

కేటీఆర్ ప్రారంభించనున్న 30 పడకల దవాఖాన భవనం

## 8న ఉప్పునుంతలకు మంత్రి కేటీఆర్ రాక

ఉప్పునుంతల, అక్టోబర్ 6 : మండలంలో ఆదివారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రూ.4.75కోట్లతో నిర్మించిన 30 పడకల దవాఖాన, రూ.90లక్షలతో నిర్మించిన 1500 మెట్రిక్ టన్నుల నిల్వ చేసే సింగిల్‌విండో గోదాంను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### బహిరంగ సభను విజయవంతం చేద్దాం

అమ్రాబాద్, అక్టోబర్ 6 : అచ్చంపేటలో ఆదివారం నిర్వహించే ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి పర్యటనలో భాగంగా అచ్చంపేటలో చెన్నకేశవ లిఫ్టిరిగేషన్ ప్రాజెక్టుకు భూమిపూజ, టౌన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమాలకు అమ్రాబాద్ మండలం నుంచి కనీసం 3వందల మంది బీఆర్ఎస్ కుటుంబసభ్యులు, వేలాదిమంది కార్యకర్తలు, నాయకులు, రైతులు, యువకులు, మేధావులు, అభిమానులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెన్నకేశవులు, నేతలు మల్లేశ్, అలీపాషా, నాజర్, వెంకట్, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, అక్టోబర్ 6 : ప్రభుత్వం అందిస్తున్న క్రీడా సామగ్రిని యువతకు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని ఎంపీపీ లింగమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు 23 పంచాయతీలకు సంబంధించిన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, ఎంపీవో కర్ణానాయక్, కార్యదర్శి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వార్థనాయకులు పార్టీని వీడుతున్నారు

- పేదలు పార్టీని ఆదరిస్తున్నారు
- పోల్కంపల్లి నుంచి విప్ గువ్వల సమక్షంలో
- 30 మంది బీఆర్ఎస్‌లో చేరిక

వంగూరు, అక్టోబర్ 6 : అడ్రస్ తెలియని వారిని అందలం ఎక్కిస్తే పదవులు, అధికారాన్ని అనుభవించి స్వార్థంతో ఇతర పార్టీలకు వెళ్తుంటే సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాలను చూసి పేదలు బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. మండలంలోని పొల్కంపల్లిలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 30 మంది కార్యకర్తలు శుక్రవారం అచ్చంపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విప్ గువ్వల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ గువ్వల మాట్లాడుతూ కొంత మంది పార్టీ మారిన నేతలు వారు ఏనాడు ప్రజలను పట్టించుకోలేదన్నారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేని వ్యక్తులు ఏ పార్టీలోకి వెళ్లినా శూన్యమేనన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, కొనసాగుతున్న ప్రజాసంక్షేమ పథకాలు పేదల గుండెల్లో నిలిచాయని, వాటిని అలాగే కొనసాగిస్తే పేదలకు ఎంతో న్యాయం జరుగుతుందనే భావనతో ఇతర పార్టీలకు చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు పార్టీకి అండగా నిలచేందుకు వీలుగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. పేదల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ ఎల్లప్పుడు నిలుస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అంజి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్‌తో పాటు నాయకులు శ్రీపతిరావ్, ఆనంద్‌రెడ్డి, దేవా, సాయన్న, నాగేశ్, నిజాముద్దీన్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



విప్ గువ్వల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పోల్కంపల్లి కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

### పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 6 : అచ్చంపేట పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో గువ్వల పాల్గొని మాట్లాడారు. పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణం, అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించినట్లు వివరించారు. పార్టీలు వేరైనా అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ శైలజ, కమిషనర్ శ్రీహరిరాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

ఉప్పునుంతల, అక్టోబర్ 6 : మండలంలోని పూరియానాయక్ తండాలో అనారోగ్యంతో మృతిచెందిన ముడావత్ సక్రియనాయక్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు శుక్రవారం పరామర్శించారు. పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### సభా స్థలి పరిశీలన

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 6 : అచ్చంపేట పట్టణంలో బహిరంగ సభ స్థలాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అమీనుద్దీన్, లోక్యానాయక్, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం గిరి వికాస్‌ని రుపేదలకువర ం

లింగాల, అక్టోబర్ 6 : సీఎం గిరి వికాస్ నిరుపేదలకు వరమని ఎంపీటీసీ కాశీనాథం, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పాయిపల్లికి చెందిన ఐదుగురు రైతులకు గిరి వికాస్ ద్వారా మంజూరైన బోర్‌మోటర్లను బిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభు త్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు. సీఎం గిరి వికాస్ పథకానికి గతేడాది దరఖాస్తు చేసుకున్న రైతులకు ఉచితంగా బోర్ డ్రిల్లింగ్, బోర్‌మోటర్, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దాదాపు రూ.5లక్షల వ్యయంతో అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేశ్, మాజీ సర్పంచ్ బోజయ్య, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేయొద్దు



బాల్యవివాహాలు చేయమని ప్రమాణం చేస్తున్న యువకులు

బల్మూరు, అక్టోబర్ 6: గ్రామాల్లో బాల్యవివాహాలు చేయొద్దని కోనేర్ సంస్థ సభ్యుడు ఖయ్యూం అన్నారు. శుక్రవారం మండలంలోని కొండనాగులలో బాల్యవివాహలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహం చేస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు కాల్ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలన ను బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యూ సుఫ్, సభ్యులు మన్సూర్, ఇద్రిస్, ఇమ్రాన్ తదితరులున్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధీర్‌గౌడ్

లింగాల, అక్టోబర్ 6 : పేదింటి ఆడపడుచులు ఆత్మగౌరవంతో బతకాలని, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధీర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాంపూర్‌లో మహిళలకు ఆయన బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అదేవిధంగా లింగాల, అంబట్‌పల్లి, కొత్తకుంటపల్లి, అప్పాయిపల్లి గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, సింగిల్‌విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు రవిశంకర్, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఆత్మ గౌరవానికి ప్రతీక.. బతుకమ్మ చీరలు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 6 : తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగ కానుకగా మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని అచ్చంపేట సింగిల్‌విండో చైర్మన్ మందాడి రాజిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మన్నెవారిపల్లిలో మహిళలకు శుక్రవారం సర్పంచ్ నిరంజన్‌తో కలిసి బతకమ్మ చీరలు పంపిణీ చేశారు. సిద్దాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి భీముడు మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో మన్నెవారిపల్లి ఎంపీటీసీ చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి నిర్మల, మహిళలు పాల్గొన్నారు.

### బల్మూర్‌లో..

బల్మూరు, అక్టోబర్ 6 : రాష్ట్రంలో ఆడబిడ్డల పండుగ బతుకమ్మ అని ఎంపీపీ అరుణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో మహిళలకు ఆమె బతుకమ్మ చీర లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దా ర్ సలీముద్దీన్, ఎంపీడీవో దేవన్న, సింగిల్‌విండో చైర్మన్ నర్సయ్య, సర్పంచులు సహదేవు, తిరుపతిరావు, రేవతి, శివశంకర్, జ్యోతి, నాయకులు, అధికారులున్నారు.



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధీర్‌గౌడ్

### ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, అక్టోబర్ 6 : మండలంలోని సదగోడు, వెల్టూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లో అధికారులు, సర్పంచులు బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీ వో లక్ష్మణ్‌రావు, సర్పంచులు సుగుణమ్మ, పుష్పావతి, మల్లారెడ్డి, ఎంపీటీసీ రంగారెడ్డి, ఏపీవో సుదర్శన్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా పల్లెలు

ఉప్పునుంతల,అక్టోబర్ 6 మండలంలోని సదగోడులో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.23లక్షలతో నిర్మిస్తున్న జీపీ భవనాన్ని శుక్రవారం ఎంపీడీవో లక్ష్మణ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి దిశగా పల్లెలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సకాలంలో పనులు పూర్తిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, ఏపీవో సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన నల్లమల విద్యార్థులు



ప్రతిభ కనబర్చిన క్రీడాకారులతో హెచ్‌ఎం కవిత, ఉపాధ్యాయులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 6 : ఉమ్మడి జిల్లాస్థాయి మహాత్మా జ్యోతిబాలే గురుకులాలకు నిర్వహించిన క్రీడల్లో అంబటిపల్లి గురుకుల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచినట్లు హెచ్‌ఎం కవిత శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 బీసీ గురుకులాలకు చెందిన క్రీడాకారులు హాజరు కాగా అన్ని క్రీడల్లో అంబటిపల్లి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఓవరాల్, వ్యక్తిగత చాంపియన్‌గా నిలిచారని ఆమె తెలిపారు. జిల్లాస్థాయి క్రీడల్లో ఎం.చింటు, టి.సందీప్, ఎం.సాంబశివుడు,ఎం.భీముడు, రాకేశ్‌గౌడ్, కె.కార్తీక్ ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి ఎంజేపీ క్రీడలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.విద్యార్థులు రాణించడానికి కారణమైన పీఈటీ సీతారాం కృషిని అభినందించారు.



సదగోడులో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో



అనంతవరంలో చీరలను అందజేస్తున్న ఎంపీడీవో దేవన్న